www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 పేజీలు: 04



# బెల్ట్ షాపులపై పట్టింపేది?

పెద్దవంగర, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-20:

- వాడల్లో వెలుస్తున్న షాపులు
- మండల వ్యాప్తంగా 60 పైగానే..
- ఒక్కచోటా దాడులు చేయని ఎక్సైజ్ శాఖాధికారులు
- అర్ధరాత్రి వరకూ విచ్చలవిడిగా అమ్మకాలు

వైన్స్ షాపులకు మించి బెల్ట్ దుకాణాల్లో మద్యం అమ్మకాలు ఏరులై పారుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఏమీ పట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి. మండల వ్యాప్తంగా పల్లె, తండా తేడా లేకుండా ప్రతి చోటా బెల్ట్ షాపులు విస్తరించాయి. మిగతా 2లో..





# పాలకుర్తిలో ప్రజాసేవకే ఆదరణ

## ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఝాన్సీరెడ్డిపై తప్పుడు ఆరోపణలు





- ఝాన్సీ యశస్వినీ రెడ్డిల పరిపాలన నచ్చే కాంగ్రెస్‌లో భారీగా చేరికలు
- ప్రజలు తెలివైన వారు.. స్థానిక ఎన్నికల్లో ఎవరు ఏందో తీర్పిస్తారు
- నేటి ఫోకస్‌న్యూస్‌తో పాలకుర్తి ప్రజలు

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి20:

ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వెంట పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు పచ్చటి పొలాలలో పారే నీటి పరుగులా సందడి చేస్తు సాగుతన్నారు.వారు నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లిన జనంతో జాతరలను తలపిస్తున్నాయి. నిత్యం గ్రామాలలో ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకొని,వారి ప్రతి కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నారు. అంతేకాదు. వారకి శుభాషిస్సులు.. పరామర్శలు.. పలకరింపులు.. ఆశిర్వాదాలతో మిగతా 2లో..





# పాలకుర్తిలో ప్రజాసేవకే ఆధరణ






(మొదటిపేజీ తరువాయి..)

పాటు ఆర్థికతోడ్పాటు అందిస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జీ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలు. అయితే కొందరు రాజకీయ నాయకులు ఎన్నికలప్పుడు మాత్రమే కనపడుతే.. మరికొందరు నేతలు మాత్రం నిష్పక్షపాతంగా పనిచేసే నాయకులపై బురదచల్లే ప్రయత్నాలు చేసి విఫలమవుతారు. తప్పుడు ఆరోపణలు చేస్తు ప్రజలను నమించే ప్రయత్నం చేస్తారు.కానీ ప్రజలు అన్ని గమనిస్తునే ఉంటారు. ఎవరు ఎలాంటి నాయకులో ప్రజలకు బాగా తెలుసని సమయం వచ్చినప్పుడు ఆలాంటి నాయుకులకు, పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారని నియోజకవర్గంలో పలువురు బహాటంగా తమ అభిప్రయాలను వ్యక్తం చేస్తున్నారు. కానీ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాత్రం ఎన్నికలతో సంబంధం లేకుండ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, ప్రతి వాడను, ప్రతి ఇంటిని తడుతున్నారు. ఎన్నికలు వస్తాయి పోతాయి. ప్రజలకు ఉపయోగపడే పనులు ఏమి చేశామన్నది ముఖ్యం. ఆ దిశలో అలుపెరుగని సంకల్పంతో ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలు ముందుకు సాగుతున్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించి కాంగ్రెస్‌కు కంచుకోటగా మార్చే దిశలో ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలు నింతరం శ్రమిస్తున్నారు.వారు చేసే ప్రజారంజక కార్యక్రమాలకు ఆకర్షితుల్కై ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిల సాధర్యంలో కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు స్వచ్చందంగా వచ్చి చేరుతున్నారు. ఇలా నిత్యం అన్ని గ్రామాల నుండి వలసల బాట పడుతున్నారు.గతంలో ఇతర పార్టీలలో కీలకంగా పనిచేసిన నేతలు సైతం చేరటం విశేషం.రోజు ఇతర పార్టీల నుండి చేరికలతో కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి కంచుకోటగా మారనుంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి రోడ్ల విస్తరణ, డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు, గ్రామపం చాయితీలు, పాఠశాలల భవనాలు నిర్మాణ కార్యక్రమాలు చేపట్టుతున్నారు. నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచే లక్ష్యంతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో చర్చలు జరిపి ఆరు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు మంజూరు చేయించిన విషయం తెలిసిందే. ఇలా చెప్పుకుంటు పోతే అనేకం ఉన్నాయి. త్వరలో జరుగనున్న ఎన్నికలలో నియోజకర్గంలోని ఆరు జడ్పీటీసీలు, ఆరు మండల ప్రజాపరిషత్‌లతో పాటు సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడుతారనే అభిప్రయాలు వెలువడుతున్నాయి.

# ‘బెల్ట్’ షాపులపై పట్టింపేది?

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వ లైసెన్స్ పొందిన షాపులను మించి ఇక్కడ లిక్కర్ దందా నడు స్తోంది. అనధికారిక అమ్మకాలతో మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడుతుండగా.. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన సొమ్ము బెల్ట్ షాపుల సొంతం అవుతోంది. మద్యం విక్రయాల్లో అవకత వకలను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ఆరు లీటర్లకే పరిమితం..

నిబంధనల ప్రకారం రాష్ట్రంలో లైసెన్సు లేకుండా ఇళ్లలో ఆరు లీటర్ల మద్యాన్ని మాత్రమే నిల్వ చేసు కోవాలి. అంతకు మించి నిల్వ ఉంటే నేరంగా పరిగ ణించి కేసు నమోదు చేసే అధికారం ఎక్సైజ్ శాఖకు ఉంది. కానీ పెద్దవంగర మండల కేంద్రంతో పాటు మండలంలోని బొమ్మకల్లు, చిట్యాల, చిన్నవంగర, వడ్డెకొత్తపల్లి, కోరిపల్లి, గంట్లకుంట, పోచంపల్లి, అవుతాపురం, ఉప్పరగూడెం కాన్వాయ్ గూడెం, పోచారం గ్రామాలతో పాటు పలు తండాల్లో బహిరంగంగానే లీటర్లకు లీటర్లు మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. మండలలో ప్రతీ మూలకు బెల్ట్ షాపులు విస్తరించి ఉన్నాయి. మండల వ్యాప్తంగా 60 పైగా బెల్ట్ షాపులు ఉన్నట్టు అంచనా. లైసెన్స్ ఉన్న వైన్సో లభించని లైట్ బీర్లు, పాపులర్ మద్యం సైతం బెల్ట్ షాపుల్లో ఎంత కావాలన్నా అందుబాటులో ఉంటుండడం గమ నార్హం.

## దాడుల ఊసే లేదు..

ఊరూ, వాడా, తండాల్లో అంతటా బెల్టాపుల్లో అమ్మకాలు సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు దాడులు చేసిన దాఖలాలు లేవు. వారి ఉదాసీన వైఖరి వల్లే బెల్ట్ షాపు నిర్వాహకులది ‘ఆడింది ఆట.. పాడింది. పాట’ అన్నట్టుగా సాగుతోంది. ఎటువంటి నియంత్రణ లేకుండా విచ్చలవిడిగా వెలసిన బెల్షపుల కారణంగా అర్ధరాత్రి వరకూ మద్యం అందుబాటులో ఉంటోంది. అంతేకాదు బెల్ట్ షాపుల కారణంగా జనావాసాల మధ్య, గల్లీల్లో మందుబాబుల ఆగడాలు ఎక్కువవుతున్నాయి.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యేలు

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-ఫిబ్రవరి 20:**

నారాయణపేట జిల్లాలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారితో కలిసి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిచిన నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రనారాయణపేట జిల్లాలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడం జరుగుతుంది దానిలో భాగంగాగురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సభ స్థలాన్ని హెలీ ప్యాడ్ ను స్థానిక అధికారులు ప్రజాప్రతినిధుల తో కలిసి పరిశీలించడం జరిగింది.



# కొన్నూరు పరిసర ప్రాంతాల్లో చికెన్ విక్రయాలు నిలిపివేయండి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మదనాపురం మండలం కొన్నూరు లోని ఓ పౌల్ట్రీ ఫామ్ లో కోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృత్యువాత పడిన నేపథ్యంలో సమీప ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తో కలిసి పౌల్ట్రీ ఫామ్ ను పరిశీలించారు. కోళ్ళు ఏ విధంగా మృత్యువాత పడ్డాయనే విషయంపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర రెడ్డి ని, సంబంధిత కోళ్ల ఫారం యజమానిని ఆరా తీశారు. ఇటీవల బయటకి ఏమైనా కోళ్లు అమ్మారా అని ప్రశ్నించగా, ఎవరికి అమ్మలేదని చనిపోయిన వాటన్నిటినీ ఫామ్ సమీపంలోనే పూడ్చి వేసినట్లు యజమాని బదులిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నూరు గ్రామంలో గాని, సమీపంలో ఉన్న చికెన్ దుకాణాలను తెరవనీయ వద్దని, ఎవరైనా అమ్మకాలు జరిపితే వెంటనే బైండోవర్ చేసి, చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు ఆదేశించారు. సమీపంలోని ఇతర పౌల్ట్రీ ఫారంలను సైతం పశుసంవర్ధక శాఖ అధికారులు సందర్శించి పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ఏదైనా ఫామ్ లో కోళ్లకు అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే స్టాక్ బయటికి వెళ్లకుండా ఆపివేయాలని ఆదేశించారు. కొన్నూరు సంఘటనపై శాంపిల్స్ విబిఆర్ఐ కి పరీక్షల కోసం పంపినట్లు తెలిపారు. ల్యాబ్ నుంచి రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కారణాలు ఏంటి అనే వివరాలు తెలుస్తాయని చెప్పారు. కొన్నూరు పౌల్ట్రీ ఫార్మ్ ఘటనపై కోడి పిల్లలు సరఫరా చేసిన సంబంధిత కంపెనీ ప్రతినిధులను పిలిపించి విచారణ చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా పశు సంవర్ధక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ అబ్రహం లింకన్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సుబ్బారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

### -కమిషనర్ అనుమతి లేకుండా ప్రభుత్వ నిధులను కాజేసిన ఘనాపాటి.
### -పిల్లల పైసలు సైతం పీక్కుతింటున్న పిశాచి.
### -రేపటిలోగా చర్యలు తీసుకోకుంటే ఆందోళనలు తప్పవు.
### -బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

అనేక అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా ప్రభుత్వ నిధులను కాజేసిన వనపర్తి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు.

ఈమేరకు గురువారం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ కార్పోరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16 లక్షల రూపాయలు తన డ్రైవర్, అటెండర్ల పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. బీసీ కార్పోరేషన్ లో జమ అయిన నిధులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బీసీలకు ఇవ్వాలని, ఏదైనా ఖర్చు చేయాలంటే తప్పనిసరిగా కమిషనర్ అనుమతి ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికి అవేమీ పట్టించుకోకుండా తన స్వంతానికి వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆతనిపై అనేక ఆరోపణలు వచ్చినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వచ్చారని, దీంతో ఆదికారి ఆగడాలు మరీ ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు అన్యాయం చేశాడని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారని,

ఈ కేసు పెండింగ్ లో ఉండగా వనపర్తి జిల్లాకు అసిస్టెంట్ జిల్లా అధికారిగా బదిలీ చేయడమే కాకుండా ఇంచార్జి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ జిల్లా అధికారిగా నియమించడం జరిగిందన్నారు.

అంతేకాకుండా డబ్బులు తీసుకుని దాదాపు ఆరుగురుకి అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు కల్పించాడని ఆరోపణలు ఉన్నాయన్నారు.

హాస్టళ్లలో పనిచేసే ఐదుగురు ఉద్యోగులను తన స్వంత అవసరాలకు ఉపయోగించుకోవడమే గాక, ఒకరి బదులు మరొకరిని డ్యూటి చేయిస్తున్నాడన్నారు.

విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే మెస్ బిల్లులో ప్రతి విద్యార్థి నుంచి ప్రతినెల 50 రూపాయలు ఇవ్వాలని హాస్టల్ వార్డెన్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు.

విద్యార్థుల కడుపు కొట్టే అధికారులను ఉపేక్షించేది లేదని, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్ కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్,దేవర శివ, చెలిమిల్ల రామన్ గౌడ్, కిరణ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాద్ జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా కొండపల్లి లక్ష్మి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 20.02.2025

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన కొండపల్లి లక్ష్మి మహిళాకాంగ్రెస్ జిల్లాఉపాధ్యక్షురాలిగా నియామకం అయ్యారు. లక్ష్మి మహిళ కాంగ్రెస్ విభాగంలో గత దశాబ్దకాలంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు సాధించి మహిళాకాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్షురాలు సునీతరావు, మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షురాలు నూనావత్ రాధ ల చేతుల మీదుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పై అభిమానంతో పనిచేసిన తనను గుర్తించి జిల్లాస్థాయిలో ఉపాధ్యక్షురాలిగా మహిళావిభాగంలో పార్టీకి సేవచేసే అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉందని కొండపల్లి లక్ష్మి అన్నారు. మహిళాకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు కాంగ్రెస్ పార్టీ మహిళావిభాగం అధ్యక్షురాలు నునావత్ రాధ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మహబూబాబాద్ యంపి పోరిక బలరాంనాయక్ లకు ఈసందర్బంగా కొండపల్లి లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు 20.02.2025



గోవిందరావుపేట మండలం పస్రా గ్రామపంచాయతీ పరిధిలో మోద్దుల గూడెం గ్రామానికి చెందిన మాడ జగ్గారావు 30 సం బుధవారం సాయంత్రం7 గం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని మరణించగా. నేడు మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన మాజీ ఎంపిటిసి సూడి శ్రీనివాసరెడ్డి.

వారి వెంట %దీ=ూ% పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచారి ఎంపిటిసి లావుడియా రామచందర్ నాయక్ మాజీ వార్డ్ మెంబర్ రెగ కళ్యాణి ఎండి అజీజ్ ఇరుప విజయ గజ్జి ఏలేందర్ మీడుదల వెంకన్న గజ్జి సింహాద్రి, నదునూరి మధు మంచికలపూడి పరశురాం సంతోష్ తదితరులు ఉన్నారు.

# నేర రహిత సమాజమే అంతిమ లక్ష్యం

**-ఇసుక అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి.**

**-నేర సమీక్షలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

నేర రహిత సమాజమే పోలీసు శాఖ అంతిమ లక్ష్యమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల విచారణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ తో పాటు సీఐలు తమ సర్కిల్ పరిధిలోని పోలీసు స్టేషన్లను తరచుగా సందర్శించి పోలీసుల పనితీరును అంచనా వేయాలని కోరారు. నేరాల నియంత్రణకు పోలీసు స్టేషన్ పరిధిలో 24 గంటల పెట్రోలింగ్ గస్తీ నిర్వహించాలని కోరారు. నేరస్తులను



పట్టుకోవడంలో, నేర పరిశోధనలో సాంకేతిక ఆధారాలతో సీసీ కెమెరాలను ఉపయోగించి కేసులను చేదించాలని సూచించారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా ఉంచి వారు మళ్ళీ దొంగతనాలకు పాల్పడకుండా తగిన చర్యలు



తీసుకోవాలని అన్నారు. విధినిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని ఎస్సైలకు ఉద్బోధ చేశారు. డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని వాటి విషయంలో పోలీసు శాఖ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసీఆర్బి డిఎస్పి ఉమామహేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్ వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# ముగిసిన మోటివేషనల్ తరగతులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు చేపట్టిన మోటివేషనల్ తరగతులు గురువారంతో ముగిసాయని పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కృష్ణయ్య తెలిపారు. ప్రైవేటు కళాశాలల మోజులో పడి పేద విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఆర్థిక భారం మోపి ప్రభుత్వ కళాశాలలకు బదులుగా ప్రైవేటు కళాశాలలకు పోవడాన్ని వారు గట్టిగా తిప్పి కొట్టారు. గత కొన్ని రోజులుగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి పదవ తరగతి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా ప్రోత్సహించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలో ఇంజనీరింగ్, మెడిసిన్, అగ్రికల్చర్, హార్టికల్చర్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కోర్సుల్లో సీట్లు పొంది ఉజ్వల భవిష్యత్తును ఎంచుకుంటున్నారని తెలిపారు. పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఇసి వంటి కోర్సులు అందుబాటులో ఉండడంతోపాటు మంచి సాంకేతిక పరమైన ల్యాబ్ లు అందుబాటులో ఉన్నాయని సూచించారు. గురువారం పెబ్బేరు ప్రభుత్వ బాలికల పాఠశాలకు వెళ్లి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృష్ణకుమారి, శిల్పా, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సిరిపురం యాదయ్యకు ఘన నివాళులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ ఉద్యమ సహచరుడు సిరిపురం యాదయ్య మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించి మా భవిష్యత్తుకు బాటలు వేసిన యాదయ్య ఆత్మకు శాంతి చేకూరాలని గురువారం నిరంజన్ రెడ్డి నివాసంలో యాదయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ విజయ్ కుమార్ నందిమల్ల అశోక్ నాగన్న యాదవ్ సమద్ కంచె రవి ప్రేమ్ నాథ్ రెడ్డి స్టార్ రహీం మహేశ్వర్ రెడ్డి ఇమ్రాన్ చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# రాయనిపేట రైతుల ఫిర్యాదుపై లోకాయుక్తకు నివేదిక అందజేస్తాం

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కొత్తకోట మండల పరిధిలోని రాయినిపేట రాయసముద్రం చెరువుకు సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాత లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. రాయినిపేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో లోకయుక్తకు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్ గురువారం నాడు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి



వచ్చిన రాయిని పేట, వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామాల రైతులతో మాట్లాడి, పరిస్థితులను తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్ కు విన్నవించారు. ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, వనపర్తి తాసిల్దార్ రమేష్ రెడ్డి, కొత్తకోట తహసిల్దార్ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఘనంగా సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలు

తొర్రూరు ఫోకస్ న్యూస్ 20.02.2025




లింగ సమానత్వం, స్వదేశీ ప్రజలు వలసదారుల హక్కులను ప్రోత్సహించడానికి ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలను నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో గురువారం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ల ఆదేశాల మేరకు తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాలలో సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనపర్చారు.విజేతలైన ఎండి తస్లీమా ప్రథమ, లక్ష్మీ ప్రవళిక ద్వితీయ, నర్మద తృతీయ బహుమతులు సమతా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వాడపల్లి వెంకన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ మేనేజర్ రామకృష్ణ, హరీష్, ఆధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూర్, మంగంపల్లిలో క్షయ నిర్ధారణ పరీక్షలు

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలంలోని వెల్టూర్, మంగంపల్లి గ్రామాల్లో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షయ నిర్ధారణ పరీక్షలు చేశారు. మండలంలో ఐదు రోజులపాటు మొబైల్ ఎక్స్ రే యంత్ర వాహనం ద్వారా అనుమానిత రోగులకు చాతి ఎక్స్ రే పరీక్షలు చేయనున్నారు. ఎక్స్ రే లో వ్యాధి నిర్ధారణ అనుమానం కలిగితే తెమడ పరీక్ష ద్వారా కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి నిర్ధారణ కోసం 100 రోజులు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ప్రతి మండలంలోని అన్ని గ్రామాలను సందర్శించి రోగ



నిర్ధారణ పరీక్షలు చేసేందుకు రూపకల్పన చేసినట్లు డాక్టర్ సాయి నాథ్ రెడ్డి తెలిపారు. వెల్టూర్ లో 115 మందికి, మంగం పల్లిలో 98 మందికి ఎక్స్ రేలు తీశామని జబ్బు ఉన్నవారికి వెంట నే మందులు ఇవ్వను న్నట్లు వారు తెలిపారు. కార్య క్రమంలో జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ పరిమళ పెద్దమందడి మెడికల్ ఆఫీసర్ మంజుల, ఎంపీడీవో సద్గుణ, హెల్త్ సూపర్వైజర్ ఓం ప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.